"యేసు *దగ్గరగా* వచ్చి వారితో ఇలా అన్నాడు: పరలోకంలో భూమి మీద నాకు సర్వాధికారం ఇవ్వబడింది." (మత్తయి 28:18).

"అలాగే పశ్చాత్తాప పడనక్కరలేని తొంభై తొమ్మిది మంది న్యాయవంతులకంటే పశ్చాత్తాపపడే ఒక్క పాపిని గురించి పరలోకంలో ఎక్కువ ఆనందం కలుగుతుందని మీతో చెపుతున్నాను." (లూకా 15:7)

కాబట్టి యేసు ప్రకారం, పరలోకం అనేది భూమిలా ఒక యదార్ధ ప్రదేశం. ఆయన తరచూ పరలోకం గురించి మాట్లాడేవారు. వివిధ సందర్భాల్లో ఆయన అక్కడ నుండే వచ్చినట్టు చెప్పుకున్నారు.

**నరకం గురించి:**

"ఆత్మను చంపలేక శరీరాన్ని చంపేవారికి భయపడకండి. శరీరాన్నీ ఆత్మనూ కూడా నరకంలో నాశనం చేయగలవాడు ఒకడు ఉన్నాడు, ఆయనకే భయపడండి." (మత్తయి 10:28).

"పాముల్లారా! విషసర్ప వంశమా! మీరు నరక శిక్ష ఎలా తప్పించుకోగలరు?" (మత్తయి 23:33).

"అప్పుడు ఆయన తన ఎడమ ప్రక్కన ఉన్న వారితో ఇలా అంటాడు: 'శాపానికి గురి అయిన వారలారా! నా దగ్గరనుంచి పోండి! అపనింద పిశాచానికీ వాడి దూతలకూ సిద్ధం చేసిన నిత్యాగ్నిలోకి *పోండి!"* . . ."వీరు శాశ్వతమైన శిక్షలోకి వెళ్ళిపోతారు. న్యాయవంతులు శాశ్వత జీవంలో ప్రవేశిస్తారు." (మత్తయి 25:41,46). యేసు తరచుగా నిర్మొహమాటంగా నరకం అనే ఒక భయానకమైన ప్రదేశం యొక్క వాస్తవికత గురించి మాట్లాడేవారు.

**శాశ్వత శిక్షను తప్పించుకుని, శాశ్వత జీవం పొందటం ఎలా?:**

"మీతో ఖచ్చితంగా చెపుతున్నాను, నా మాట విని నన్ను పంపినవాణ్ణి నమ్మేవాడు శాశ్వత జీవం గలవాడు. అతడు తీర్పులోకి రాడు. మరణంలోనుంచి జీవంలోకి దాటాడు. " (యోహాను 5:24).

"దేవుడు ఈ లోకాన్ని ఎంతో ప్రేమించి తన ఒకే ఒక కుమారుణ్ణి ఇచ్చాడు. ఆ కుమారుని మీద నమ్మకం ఉంచేవారెవరైనా సరే నాశనం కాకుండా శాశ్వత జీవం పొందాలని ఇందులో దేవుని ఉద్దేశం." (యోహాను 3:16)

మరణం నుండి జీవంలోకి దాటాలన్న మనకు పాత్రమైన శిక్షను తప్పించుకుని దేవుని క్షమాపణ, రక్షణ పొందాలన్నా ఏకైక మార్గం



తనలో విశ్వాసముంచి పాతజీవనశైలిని విడిచిపెట్టడమేనని (దీనినే బైబిలు పశ్చాత్తాపం అంటుంది) యేసు పదే పదే బోధిస్తూ వచ్చారు. అంతకు మించేమి ఇంకేమీ ఆయన దీనికి జోడించలేదు. ఆచారాలు, అర్పణలు, పద్ధతులు, ఏదేని సంఘంలో లేక సంస్థలో చేరటం, మనుషుల మీద ఆధారపడటం లేక అలువంటి ఇతరత్రా ఏమీ చేర్చలేదు.

బహుశా నీకున్న అభిప్రాయాలు, నమ్మకాలు యేసు ప్రభుని బోధలకు విరుద్ధంగా ఉండిఉండవచ్చు. ఆయన బోధల వెలుగులో వాటిని పరిశీలించావా? బహుశా నీకు తెలియకుండానే నీఅభిప్రాయాలు, నమ్మకాల్ని దేవుని కుమారుని కంటేఉన్నతంగా భావిస్తున్నావేమో? ఇది మంచిదేనా? నీనమ్మకాలకు అంత బలమైన పరిచర్య కనబర్చిన రుజువులకంటే, ఆయన తన మరణ పునరుత్థానాలలో కనబర్చిన రుజువుల కంటే అవి బలమైనవని భావిస్తున్నారా?

ఈ రుజువుల్ని నీవు నమ్మినా, నమ్మకపోయినా కనీసం నీకు నీవు ఒక చిన్న సహాయం చేసుకోవాలి. బైబిలు గ్రంథమైన ఆయనమాటల్ని బేరీజు వేయాలి. ఎందుకంటే, ఈయన చెప్పిన వాటి ప్రకారం మనముందున్నవన్నీ శాశ్వతజీవం లేక శాశ్వతనరకం, పరలోకం లేక నరకానికి సంబంధించినవి. కాబట్టి నీ సొంత శాశ్వత జీవం కోసం, తండ్రియైన దేవుడు ప్రభువైన యేసు గురించి మత్తయి 17:5లో "ఈయన నా ప్రియ కుమారుడు. ఈయనంటే నాకెంతో ఆనందం." – అదే నీవు చేయాలి.

---

మరిన్ని వివరాలకు–

GRACE MINISTRIES






యేసు ఏమి చెబితే మనకొంటిలే అని పట్టించుకోనివారు మీలో ఎవరూ ఉండరనే ఆశిస్తున్నాను. యావత్ ప్రపంచ చరిత్రలోనే అత్యున్నత వ్యక్తిగా, సాటిలేని మహాబోధకునిగా, ఈ భూమిపైనే ఎందరెందరో మేధావులు ఆయన్ని గుర్తించారు. మానవాళి జీవితాలపై

ఏ వ్యక్తీ చూపనంత గొప్ప ప్రభావాన్ని ఆయన చూపారు. నిస్సందేహంగా ఆయన బోధలు గౌరవపూర్వకమైన నీ ఆసక్తిని చూరగొనేవే. యేసు ఏమి బోధించారో నా స్వంత మాటలో నేను వివరించటం వల్ల నీకు ఉపయోగం ఉన్నప్పటికీ, అంత కంటే మించి స్వయంగా ఆయన నోటి నుండి వెలువడిన వాక్యాల్ని నీవు చదవటం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది కదా! ఆయన మాటలు కాకుండా, నా మాటలపై శ్రద్ధ వహించటం వల్ల ఏ ఉపయోగమూ ఉండదని నాకు తెల్సు.

నిజానికి, అత్యంత ప్రాముఖ్యమైన, మనందరమూ గట్టిగా పట్టించుకోవాల్సిన విషయాల గురించి యేసు ఏమని చెప్పారు? అంటే నా ఉద్ధేశ్యం, మనమేంటి, అన్నిటికన్నా మనకేంకావాలి, యేసు ఎవరు, దేవుడెలా ఉంటాడు, పరలోకం, నరకం, మన దుష్క్రియలకు కలిగే క్షమాపణ, శాశ్వత జీవం. . . మొదలైన విషయాల గురించి యేసు ఏమి చెప్పారు? మనిషి మనస్సు తొలిచే అంశాలు ఇంతకు మించి ఏముంటాయి? ఇదిగోండి యేసు పలికిన మాటలు –

**తనగురించి:**

"నన్ను పంపినవాని సంకల్పం నెరవేర్చడానికే నేను పరలోకం నుంచి దిగివచ్చాను గాని నా సొంత సంకల్పం నెరవేర్చడానికి కాదు." (యోహాను 6:38).

"తండ్రి ప్రత్యేకించి లోకానికి పంపిన నేను 'దేవుని కుమారుణ్ణి' అని చెప్పినందుచేత 'దేవదూషణ చేస్తున్నావు' అని మీరు అంటారేమిటి?" (యోహాను 10:36).

"యేసు "మీతో ఖచ్చితంగా చెపుతున్నాను, అబ్రాహాము కంటే ముందే నేను 'ఉన్నవాడను' " అని వారికి చెప్పాడు." (యోహాను 8:58).

"అయితే దేవుడు చెప్పగా నేను విన్న సత్యం మీకు చెప్పినా నన్ను చంపడానికి చూస్తూ ఉన్నారు. అబ్రాహాము ఇలా చేయలేదే!" (యోహాను 8:40).

"మీరు నన్ను గురువు, ప్రభువు అంటారు. మీరలా అనడం సరిగానే ఉంది – అలాగే ఉన్నాను." (యోహాను 13:13).

నీవాయనను తిరస్కరిస్తున్నట్లయితే నిజానికి ఎవర్ని తిరస్కరిస్తున్నావో గ్రహించు.



**దేవుని గురించి:**

"దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించేవారు ఆత్మలో సత్యంలో ఆరాధించాలి." (యోహాను 4:24).

"ఇకమీదట నేను లోకంలో ఉండను గానీ వీరు లోకంలో ఉన్నారు. నేను నీ దగ్గరకు వస్తున్నాను. పవిత్రుడవైన తండ్రీ, మనం ఒక్కటిగా ఉన్నట్టే నీవు నాకిచ్చినవారు ఒక్కటిగా ఉండేలా నీ పేర వారిని కాపాడు." "న్యాయవంతుడవైన తండ్రీ, లోకం నిన్ను తెలుసుకోకపోయినా నీవు నాకు తెలుసు. నీవు నన్ను పంపావని వీరు తెలుసుకొన్నారు." (యోహాను 17:11,25).

"కానీ సృష్టి ఆరంభంనుంచి దేవుడు 'వారిని స్త్రీ పురుషులుగా సృజించాడు" (మార్కు 10:6).

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనాలను శిష్యులుగా చేయండి. తండ్రి కుమార పవిత్రాత్మల పేరట వారికి బాప్తిసం ఇవ్వండి," (మత్తయి 28:19). కాబట్టి యేసు ప్రకారం, ఒక పరిపూర్ణుడు, పరిశుద్ధుడు, నీతిమంతుడైన ఆత్మ, సృష్టికర్త ఉన్నాడు. ఆయన యేసుకు తండ్రి. ఆయన యేసు, పరిశుద్ధాత్మలతో కలిసి త్రియేక దేవునిగా ఉన్నాడు. యేసు చెప్పింది నిజమే అయితే నాస్తికవాదం, జ్ఞానవాదం, విగ్రహారాధన అన్నీ తప్పే.

ఈ లోకంలో మన ప్రస్తుత పరిస్థితి: "మీరు చెడ్డవారు అయినా మీ పిల్లలకు మంచివాటిని ఇవ్వాలన్న సంగతి తెలుసునే. అలాంటప్పుడు పరలోకంలో ఉన్న మీ తండ్రి తనను అడిగేవారికి మరి నిశ్చయంగా మంచివి ఇస్తాడు గదా." (మత్తయి 7:11).

చెడ్డవారైయుండి అనే మాట శిష్యులకు చెప్పబడ్డాయి. అలాంటప్పుడు అవి భూమిమీద వున్న అందరికీ వర్తిస్తుంది.

"ఎందుకంటే లోపలనుంచి, అంటే మనిషి హృదయంలోనుంచి చెడ్డ తలంపులు, వ్యభిచారాలు, లైంగిక అవినీతి పనులు, హత్యలు, దొంగతనాలు, పేరాశలు, దుర్మార్గాలు, మోసం, కామవికారం, అసూయ, దూషణాలు, గర్వం, మూర్ఖత్వం వస్తాయి. ఈ చెడ్డవన్నీ లోపలనుంచి వచ్చి మనిషిని అశుద్ధం చేస్తాయి.'' (మార్కు 7:21–23).

"అతడితో యేసు "నన్ను మంచివాడు అంటూ ఎందుకు సంబోధిస్తున్నావు? దేవుడు తప్ప మంచివాడు ఇంకెవరూ లేరు." (మార్కు 10:18).



"అందుచేత మీరు మీ పాపాలలో చనిపోతారని చెప్పాను. నేను 'ఉన్నవాడను' అని నమ్మకపోయారా, మీరు మీ పాపాలలోనే చనిపోతారు" అని వారితో అన్నాడు." (యోహాను 8:24)

**మనకేం కావాలి? మనమేం చేయాలి?:**

"అందుకు యేసు "మీతో ఖచ్చితంగా చెపుతున్నాను, క్రొత్తగా జన్మించితేనే తప్ప ఎవరూ దేవుని రాజ్యాన్ని చూడలేరు" అని అతనితో చెప్పాడు." "శరీరం మూలంగా పుట్టినది శరీరం. దేవుని ఆత్మ మూలంగా పుట్టినది ఆత్మ." (యోహాను 3:3,6). "నేను మీతో ఖచ్చితంగా చెపుతున్నాను, మీరు మార్పు చెంది, చిన్నవారిలాగా గనుక కాకపోతే పరలోక రాజ్యంలో ఎంత మాత్రమూ ప్రవేశించరు." (మత్తయి 18:3). "పశ్చాత్తాపపడకపొయ్యారా, మీరూ ఇలాగే నాశనమైపోతారు." (లూకా 13:3). "కాలం పూర్తి అయింది. దేవుని రాజ్యం దగ్గరగా వచ్చింది. పశ్చాత్తాపపడి శుభవార్త నమ్మండి." (మార్కు 1:15). "భారం మోస్తూ అలసిపోయిన వారులారా! మీరంతా నా దగ్గరికి రండి, మీకు విశ్రాంతి ఇస్తాను." (మత్తయి 11:28).

**క్షమాపణ గురించి:**

"ఆయన వారితో అన్నాడు, "మీరు ప్రార్థన చేసేటప్పుడు ఇలా అనండి: పరలోకంలో ఉన్న మా తండ్రీ, నీ పేరు అందరికీ పవిత్రమై ఉంటుంది గాక! నీ రాజ్యం వస్తుంది గాక! నీ సంకల్పం పరలోకంలోలాగే భూమిమీద కూడా నెరవేరుతుంది గాక!" (లూకా 11:2,4).

"అందుచేత మీతో నేనంటాను, మనుషులు చేసే అన్ని రకాల పాపాలకూ, దూషణలకూ క్షమాపణ దొరుకుతుంది గాని దేవుని ఆత్మకు వ్యతిరేకమైన దూషణకు క్షమాపణ అంటూ దొరకదు." (మత్తయి 12:31).

"అప్పుడు యేసు బిగ్గరగా కేకవేసి "తండ్రీ! నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొంటున్నాను" అన్నాడు. అలా చెప్పి ప్రాణం విడిచాడు." (లూకా 24 : 46).

**పరలోకం గురించి:**

"పరలోకంలో మీ కోసం సంపద కూడబెట్టుకోండి. అక్కడ చిమ్మెటలు, తుప్పు దానిని తినివేయవు. దొంగలు కన్నం వేసి దోచుకోరు." (మత్తయి 6:20).